క్లుప్తంగా

నేడు ఉచిత దంత, నేత్ర వైద్య శిబిరం

గన్నవరం:స్థానిక బుద్దవరం రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవాభవన్‌లో ఈ నెల 15న కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు అవుటపల్లి మోహన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన మాక్స్ విజన్ కంటి ఆస్పత్రి, కృష్ణసాయి దంత వైద్య శాల ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈ వైద్య శిబిరాన్ని రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు పోస్టల్ బ్యాలెట్ కోసం పత్రాలు అందజేయాలి

ఉంగుటూరు: ఎలక్షన్ డ్యూటీ చేసే పీఓ, ఏపీఓ, ఓపీవోలు పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 15వ తేదీన తహసీల్దార్ కార్యాలయంలో సంబధిత పత్రాలను అందజేయాలని తహసీల్దార్ జె.వి.సుబ్బారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం తమ వివరాలతో నింపిన ఫారం-12తో పాటు ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్, ఓటరు కార్డు జిరాక్స్ కాపీలను తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రంలోగా అందజేయాలని సూచించారు.

నూతన కార్యవర్గానికి అభినందన



గన్నవరం రూరల్: సమాజానికి ఉత్తమ సేవలందించాలని వీసీఎస్ అండ్ టీపీ (విజయవాడ చిల్డ్రన్స్, స్కూల్ అండ్ టుటోరియల్స్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ) సభ్యులు ఆరుమళ్ళ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌లో జరిగిన సింగ్‌నగర్ డివిజన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడారు. నూతన అధ్యక్షుడిగా గుండె స్లీవ, కార్యదర్శిగా అవుతు మధుసూదన్‌రెడ్డి, కోశాధికారిగా పళ్ళెం జయప్రకాష్, ఉపాధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఇప్పటి వరకూ అధ్యక్షురాలిగా పని చేసిన షేక్ జాకీరా సుల్తానా, కార్యదర్శి అవుతు అనురాధ, కోశాధికారి నీలాపు మాధవిలను ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని గవర్నింగ్ బాడీ సభ్యులు తాళ్ళూరి శ్రీనివాసరావు, షేక్ ఇమాం, డివిజన్ సభ్యులు అభినందించారు.

పెనమలూరులో వ్యక్తి పై దాడి

పెనమలూరు: పెనమలూరులో ఓ వ్యక్తిపై పలువురు దాడి చేయటంతో పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం... అజయ్‌నగర్‌కాలనీకి చెందిన వీరంకి వెంకటేశ్వరరావుకు గేదలు ఉన్నాయి. తాడికొండ సాంబయ్య అనే వ్యక్తి పొలం నుంచి గడ్డి కోసుకొచ్చి తన గేదెలకు వేస్తాడు. అయితే ఆయన తీసుకొచ్చిన గడ్డి కొద్ది రోజులుగా చోరీ జరుగుతుంది. వెంకటేశ్వరరావు పరిశీలించగా అదే ప్రాంతానికి చెందిన వెంకటేశ్వరరావు ఇంటి వద్ద కనిపించింది. దీంతో వీరంకి వెంకటేశ్వరరావు అతనితో గొడవపడ్డాడు. కాగా శనివారం పొలం నుంచి వీరంకి వెంకటేశ్వరరావు వస్తుండగా వెంకటేశ్వరరావు, అతని ఇద్దరు కుమారులు తగాదాపడి వీరంకి వెంకటేశ్వరరావుపై కత్తులు, కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వీరంకి వెంకటేశ్వరరావును పోరంకిలో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సకై చేర్చారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

గొప్ప దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

పెనమలూరు: దేశంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు సమాన హక్కులు ప్రసాదించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త జోగి రమేష్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా కానూరు కామయ్యతోపులో ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ నేటి యువత అంబేడ్కర్ ఆశయాలను దృష్టిలో ఉంచుకోని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు, యువత పాల్గొన్నారు. గంగూరులోని వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజక వర్గ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా చేశారు. మంత్రి జోగి రమేష్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు శీలం శ్రీరాములు, జెడ్పీటీసీ బాకీబాబు, పి.రాఘవరావు, రాచూరి చిరంజీవి, మాదు వసంతరావు, అక్బర్‌పాషా, పాలడుగు శివజ్యోతి, నత్తా వెంకటేశ్వరరావు, కలపాల వజ్రాలు, గని, బాకీ రాజు, పలువురు పాల్గొన్నారు.

యనమలకుదురులో..

తాడిగడప మున్సిపాలటీ యనమలకుదురులో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా చేశారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. వైఎస్సార్ సీపీ నేతలు కర్రా ఆదిశేషారావు, షేక్.అష్రఫ్, ఇమ్రాన్, కరీం, కోసూరి నరేష్‌కుమార్, ఫణి, గుమ్మడి నాగరాజు, మోబిన్, మున్నా పలువురు పాల్గొన్నారు. పోరంకి ప్రభునగర్‌లో కిలారు బుడ్డి యూత్ ఆధ్వర్యంలో అనాథ శరణాలయంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా చేశారు. అనాథ పిల్లలతో కేక్‌కట్ చేయించారు. స్వీట్లు పంపిణీ చేశారు. పెనమలూరు సొసైటీ అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కంచర్ల సుధీర్, చాగంటి వెంకట సాంబశివరావు , తెన్నేటి ప్రకాష్, నల్లమోతు జీవన్, ఆకునూరు సుబ్బారావు పలువురు పాల్గొన్నారు. పెనమలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు ఘనంగా చేశారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ లింగాల భాస్కరరావు, వైఎస్సార్ సీపీ నేతలు మాణిక్యాలరావు, శీలం శ్రీరాములు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్ అంబేడ్కర్ ఫొటోకు నివాళులర్పించారు.

కంకిపాడు: దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని పలువురు వక్తలు కొనియాడారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కంకిపాడులో ప్రధాన సెంటరులో గల పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం నిర్వహించారు. సర్పంచ్ బాకీ రమణ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు మాట్లాడారు. అగ్రిబోర్డు మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, గొడవర్రు సర్పంచ్ మేరుగు విజయ చంద్రశేఖర్, సీహెచ్‌సీ చైర్మన్ మేడంద్రావు కుటుంబరావు, నాయకులు తంబాబత్తుల ఓంకారం, మలబంటి దుర్గాప్రసాద్, చుండూరు మోహన్‌రావు కంకిపాటి రమేష్ పాల్గొన్నారు. ఈడుపుగల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీలు బూరగ బాలాజీ, షేక్ అమీనాబి, నాయకులు వీరమాచనేని శ్రీనివాసరావు, నాగదేశి బాలకృష్ణ, జోజిమేరీ, కలపాల వజ్రాలు, నాగదేశి రవి, జి.ఝాన్సీ, నకరికంటి శేఖర్, కె.మరియబాబు, కె.రాధాకృష్ణ, కరీముల్లా, మల్లు పాల్గొన్నారు. కంకిపాడు, గొల్లగూడెం, కోలవెన్ను, కుందేరు, కందలంపాడు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్టీయు ఆధ్వర్యంలో కంకిపాడు లాకురోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జయంతి నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానుయేలు, నాయకులు ఎంవీ శ్రీనివాస్, పి.సురేష్‌బాబు, జె.మోహనగాంధీ, ఐ.నాగేశ్వరరావు, పి.సాంబశివరావు, జి.జయరాజు, ఎం.ప్రభాకర్ పాల్గొన్నారు. గొడవర్రులో గోవాడ బెర్నాడ్‌షా నేతృత్వంలో జయంతి వేడుకలు జరిగాయి. కంకిపాడు లాకురోడ్డులో మాలమహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్నవరం: స్థానిక నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఎన్నికల సమన్వయకర్త ఆర్‌వీఆర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జలసూత్రం రామ్మోహన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ కైలే శివకుమార్, పార్టీ నేతలు గిరిష్‌రాజు, సూరెడ్డి మణిమ్మ, కుర్రాటి అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పోలిమెట్ల జయరాజు, పార్టీ నేతలు తిరివీధి రంగారావు, పడమట సురేష్, జంపన బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు: కానూరు ఎస్సీ కాలనీలో ఆదివారం రాత్రి జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడిగడప మున్సిపాలిటీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, తూర్పు నియోజకవర్గ పరిశీలకుడు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, అంబేడ్కర్ సంఘ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఉయ్యూరు ప్రధాన సెంటరులో అంబేడ్కర్ చిత్రపటానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌సోలే సురేష్‌బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాం, మండల అధ్యక్షుడు దాసే రవి, ప్రభుత్వాసుపత్రి చైర్మన్ జంపాన కొండలరావు, దళిత ఐక్యవేదిక వ్యవస్థాపకుడు పినమాల నాగకుమార్, కౌన్సిలర్లు డాక్టర్ జంపాన పూర్ణిమ, ఎం.లక్ష్మి, గుంజా సుధాకర్, కలవపాముల సర్పంచ్ పానుగుమాటి బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. ఉయ్యూరు పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

గన్నవరం రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భావితరాలకు స్ఫూర్తి అని వైఎస్సార్ సీపీ సూరంపల్లి గ్రామ కన్వీనర్ కందిమళ్ళ శ్రీనివాసరావు తెలిపారు. డాక్టర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం గ్రామంలోని విగ్రహానికి నివాళులర్పించారు.

ఉంగుటూరు:మండల పరిషత్ కార్యాలయంలో ఏవో బసవయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు.

విద్యతోనే సమసమాజ నిర్మాణం

లబ్బీపేట (విజయవాడ తూర్పు):ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యవంతులైనప్పుడు సమాజంలోని ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగి, సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ కె. విజయమోహన్‌కుమార్ అన్నారు. ఉయ్యూరు మండలం కాటూరు అంబేడ్కర్‌నగర్‌లో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయమోహన్‌కుమార్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధించగలమని తెలిపారు. సమాజంలో ఉన్నతంగా జీవించాలంటే అది విద్యతోనే సాధ్యపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. విశాఖ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, దీపక్ హాస్పిటల్ ఎండీ పద మొత్తం సురేష్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు జనార్ధనరావు, కొత్తూరు యోహాన్, గుజ్జుల నరేష్, కొత్తూరు మునేశ్వరరావు, తలారి చంద్రశేఖరరావు, కొత్తూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కానూరు కామయ్యతోపులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్ తదితరులు



కానూరు దళితవాడలో జరిగిన అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న మంత్రి జోగి రమేష్



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాకర్స్



గన్నవరం పీఎస్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎస్పీ

అంబేడ్కర్‌కు నివాళులర్పించిన కృష్ణా జిల్లా ఎస్పీ

గన్నవరం: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయిమ్ అజ్మీ పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐ వరప్రసాద్, పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....

స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేవీఆర్. కిషోర్, ఎల్. సురేంద్ర, న్యాయవాది తిరివీధి వెంకయ్య నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ, మూడుబొమ్మల సెంటర్లలో విగ్రహాలు వద్ద జయంతి నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయ సారథి జగనన్న

హనుమాన్‌జంక్షన్ రూరల్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు పాటుపడిన అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ అన్నారు.

స్థానిక విజయవాడరోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి నక్కా గాంధీతో పాటుగా పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి జేసీఎస్ మండల కన్వీనర్ ఆవిర్నేని శేషగిరిరావు, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్ సరిపల్లి కమలాభాయిలతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పెద్ద అవుటపల్లిలో నివాళులర్పిస్తున్న దృశ్యం



ప్రసాదంపాడులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ



నున్నలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



హనుమాన్‌జంక్షన్‌లో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం



బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి



గంగూరులోని పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి జోగి



పెనమలూరు తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఉయ్యూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



గన్నవరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



ఎస్టీయు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నివాళి



కంకిపాడులో నివాళులర్పిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న కె.విజయ మోహన్ కుమార్



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు

సీఎం జగన్‌పై దాడి టీడీపీ కుట్రే

ఉయ్యూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం టీడీపీ కుట్రేనని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు తెలిపారు. జగనన్నపై దాడిని నిరసిస్తూ ఉయ్యూరు ప్రధాన సెంటరులో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ బరితెగింపునకు పాల్పడిందని ధ్వజమెత్తారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబుకలాం, మండల అధ్యక్షుడు దాసే రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, సర్పంచులు బాలస్వామి, తుమ్మూరు సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు డాక్టర్ జంపాన పూర్ణిమ, గోన మదన్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద అష్రఫ్ నాయకత్వంలో పార్టీ నేతలు, కార్యకర్తలు నల్లబ్యాడ్జిలు ధరించి నరసన వ్యక్తం చేశారు. లంకె కోటేశ్వరరావు, కరీం, ఇమ్రాన్, సలీం, గుమ్మడి నాగరాజు, మున్నా పలువురు పాల్గొన్నారు. కాగా కానూరులో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు చాంద్‌బాషా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కానూరు రామాలయం సెంటర్‌లో బీసీ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వల్లభనేని మణికంఠ నిరసన తెలిపారు. వైఎస్సార్ సీపీ బీసీసెల్ అధికార ప్రతినిధి నాగిడి సాంబశివరావు మాట్లాడారు.

పెనమలూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా తాడిగడప గ్రామంలో ఆదివారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేత శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నేతలు జిన్నా, కిషోర్, వరప్రసాద్, వెలిశిల ప్రసాద్, ముజీబ్, ఖాదర్‌బాషా పలువురు పాల్గొన్నారు.



గన్నవరంలో నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న నేతలు

హనుమాన్‌జంక్షన్ రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, ఆవిర్నేని శేషగిరిరావు, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, ఎంపీటీసీ సభ్యుడు పురుషోత్తమశర్మ తదితరులున్నారు.

గన్నవరం: ఓటమి భయంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అంతమొందించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు కుట్రలు పన్నుతున్నారని వైఎస్సార్ సీపీ నేతలు విమర్శించారు. వైఎస్ జగన్‌పై జరిగిన రాళ్ల దాడి ఘటనకు నిరసనగా గన్నవరంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఆదివారం చంద్రబాబు దిష్టిబొమ్మను ఆ పార్టీ నేతలు దహనం చేశారు. చంద్రబాబు డౌన్ డౌన్... పవన్‌కల్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిబెత్‌రాణి, పార్టీ మండల అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ కైలే శివకుమార్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్‌రావు, వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



యనమలకుదురులో నిరసన వ్యక్తం చేస్తున్న మైనార్టీ నేతలు



ఉయ్యూరు సెంటరులో నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు



కానూరు సనత్‌నగర్‌లో బీసీ నేతల నిరసన

సీఎం వైఎస్ జగన్‌కు కేంద్రం భద్రత పెంచాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కేంద్ర ప్రభుత్వం భద్రత పెంచాలని జాతీయ కాపు సమాఖ్య అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీహరి డిమాండ్ చేశారు. జగన్‌పై దాడికి పాల్పడటం అత్యంత దారుణమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ ఈ విధమైన దాడులకు తెగబడుతుందని ప్రజలందరూ భావిస్తున్నారని పేర్కొన్నారు.